దేవతలను తీసుకొస్తున్న దేవర బాలలు, కమిటీ సభ్యులు

రెండోరోజుకు చేరిన మారాయిగూడెం జాతర

దుమ్ముగూడెం, ఫిబ్రవరి 28: మినీ మేడారంగా పేరొందిన మండలంలోని మారాయిగూడెంలో సమ్మక్క–సారలమ్మ జాతర మహోత్సవం బుధవారం రెండోరోజుకు చేరింది. అమ్మవార్ల గద్దెలను భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకుని పూజలు చేసి, మొక్కులు చెల్లించారు. దేవతలను దేవర బాలలు, ఆలయ కమిటీ సభ్యులు గద్దెకు తీసుకొచ్చారు.

ఆలోచింపజేసిన చిన్నారుల ఎగ్జిబిట్లు

జిల్లాలోని పలు పాఠశాలల్లో నేషనల్ సైన్స్ డే కార్యక్రమాలు

అన్నపురెడ్డిపల్లిలో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే, ఇల్లెందులో ఎగ్జిబిట్‌ను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్

అన్నపురెడ్డిపల్లి/ కొత్తగూడెం ఎడ్యుకేషన్/ కొత్తగూడెం అర్బన్/ చుంచుపల్లి/ జూలూరుపాడు/ దుమ్ముగూడెం/ అశ్వారావుపేట టౌన్/ సారపాక/ ఇల్లెందు రూరల్, ఫిబ్రవరి 28: జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా జిల్లాలోని పలు పాఠశాలల్లో సైన్స్‌ఫేర్ కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నారులు తయారుచేసిన సైన్స్ ఎగ్జిబిట్లు ఆలోచింపజేశాయి. అన్నపురెడ్డిపల్లి మండలం ఎర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌లో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడారు. డీఈవో వెంకటేశ్వరచారి, తహసీల్దార్ జగదీశ్వర్ ప్రసాద్, ఎంఈవో సత్యనారాయణ, హెచ్ఎం ఆనంద్ పాల్గొన్నారు. కొత్తగూడెం శ్రీరాగా స్కూల్‌లో కరస్పాండెంట్ శాస్త్ర విభాగపు విశ్రాంత ప్రొఫెసర్ లక్ష్మారెడ్డి, జనవిజ్ఞాన వేదిక బాధ్యులు పాల్గొని విజేతలకు బహుమతులు అందించారు. జూలూరుపాడు సాయిఎక్సలెంట్ స్కూల్, జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల, ప్రాథమిక పాఠశాలల్లో మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన పోటీలు నిర్వహించారు. దుమ్ముగూడెం మండలం కేరేగుబల్లి ఆశ్రమ పాఠశాల విద్యార్థులు క్విజ్, వ్యాస రచన పోటీలు నిర్వహించారు. సారపాక బ్రిలియంట్ విద్యాసంస్థల్లోనూ సైన్స్‌డేను నిర్వహించారు. ఇల్లెందు మార్గదర్శిని స్కూల్స్‌లో నిర్వహించిన సైన్స్‌డేలో మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు మాట్లాడి విద్యార్థులను అభినందించారు. ఇల్లెందు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ పోలారపు పద్మ మాట్లాడారు. మల్లారపు వరప్రసాద్, డైరెక్టర్ కవిత సీవీ రామన్‌కు నివాళులర్పించారు. మేదర బస్తీలోని కొత్తగూడెం మోడల్ స్కూల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి పాల్గొని విద్యార్థులను అభినందించారు. కొత్తగూడెం కిడ్స్ పార్కు పాఠశాలలో ఎన్ఐటీ వరంగల్ రసాయన శాస్త్ర విభాగపు విశ్రాంత ప్రొఫెసర్ లక్ష్మారెడ్డి, జనవిజ్ఞాన వేదిక బాధ్యులు పాల్గొని విజేతలకు బహుమతులు అందించారు. జూలూరుపాడు సాయిఎక్సలెంట్ స్కూల్, జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల, ప్రాథమిక పాఠశాలల్లో మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన పోటీలు నిర్వహించారు. దుమ్ముగూడెం మండలం కేరేగుబల్లి ఆశ్రమ పాఠశాల విద్యార్థులు క్విజ్, వ్యాస రచన పోటీలు నిర్వహించారు. సారపాక బ్రిలియంట్ విద్యాసంస్థల్లోనూ సైన్స్‌డేను నిర్వహించారు. ఇల్లెందు మార్గదర్శిని స్కూల్స్‌లో నిర్వహించిన సైన్స్‌డేలో మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు మాట్లాడి విద్యార్థులను అభినందించారు. ఇల్లెందు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ పోలారపు పద్మ మాట్లాడారు.

ఇసుకకు రెక్కలొచ్చాయ్..!

గోదావరి రేవులో తవ్వుకుని తరలిస్తున్న అక్రమార్కులు

గోదావరి నదిలో అక్రమార్కులు తవ్వించిన ఇసుక

దుమ్ముగూడెం, ఫిబ్రవరి 28: మండలంలోని రేగుబల్లి గోదావరి రేవులోని ఇసుకకు రెక్కలొచ్చాయ్..! అక్రమార్కులు తవ్వుకుని తరలిస్తున్నప్పటికీ, ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నప్పటికీ సంబంధిత ప్రభుత్వ అధికారుల్లో ఉలుకూ పలుకూ లేదు. ఇటీవల కాలంలో ఇసుక ర్యాంపులను ప్రభుత్వం ఏర్పాటు చేయలేదు. దీంతో సీతారాంపురం, రేగుబల్లి, కొత్త దంతెనం గ్రామాలకు చెందిన కొందరు ట్రాక్టర్ యజమానులు సిండికేట్‌గా ఏర్పడి, ఇసుకను యథేచ్ఛగా తవ్వుకుపోతున్నారు. దీనిపై తహసీల్దార్ చంద్రశేఖర్‌ను 'నమస్తే' వివరణ కోరింది. దీనికి ఆయన.. ఇసుక అక్రమ రవాణా నిరోధానికి పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నట్లు, తూరుబాక, లక్ష్మీనగరంలో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

భద్రాద్రి అదనపు కలెక్టర్‌గా వేణుగోపాల్

భద్రాద్రి కొత్తగూడెం, నమస్తే తెలంగాణ/ భద్రాచలం, ఫిబ్రవరి 28: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణలో అధికారుల బదిలీల పరంపర కొనసాగుతూనే ఉన్నది. దీనిలో భాగంగా భద్రాద్రి అదనపు కలెక్టర్ రాంబాబు జగిత్యాల జిల్లాకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో ములుగు జిల్లా నుంచి డీ.వేణుగోపాల్‌ను భద్రాద్రి అదనపు కలెక్టర్‌గా నియమిస్తూ బుధవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

భద్రాచలం ఆర్డీవోగా దామోదర్..

భద్రాచలం ఆర్డీవో మంగీలాల్‌ను భూపాలపల్లికి బదిలీ చేయగా ఆయన స్థానంలో నల్గొండ నుంచి దామోదర్ బదిలీపై భద్రాచలం ఆర్డీవోగా వస్తున్నారు.

రెజ్లింగ్ కోచ్‌గా వెంకటప్రసాద్ శిక్షణ పూర్తి

కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 28: స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో పటియాలలోని నేతాజీ సుభాశ్ జాతీయ క్రీడల సంస్థలో రెజ్లింగ్ కోచ్‌గా శిక్షణ పూర్తి చేసుకున్న రెజ్లింగ్ జాతీయ క్రీడాకారుడు వెంకటప్రసాద్‌ను జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కాశీహుస్సేన్ నేతృత్వంలో డీవైఎస్‌వో పరంధామరెడ్డి అభినందించారు. రెజ్లింగ్ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేసేందుకు చొరవ తీసుకోవాలని కోరారు.

అక్రమ రవాణాను అరికట్టేందుకే రెండు చెక్‌పోస్టులు

పినపాక, ఫిబ్రవరి 28 : మట్టి, ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు మండలంలో రెండుచోట్ల చెక్‌పోస్టులను ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ సూర్యనారాయణ తెలిపారు. ఏడూళ్లబయ్యారం క్రాస్‌రోడ్డు, దుగినేపల్లి వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులను రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్ శాఖ అధికారులతో కలిసి బుధవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అనుమతులు లేకుండా ఇసుక అక్రమంగా రవాణా చేస్తే మైనింగ్ వాల్టా చట్టాల ప్రకారం కేసులు నమోదుచేసి జరిమానాలు విధిస్తామని తెలిపారు. హెడ్‌కానిస్టేబుల్ దిలీప్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

రేపట్నుంచి వినియోగదారులకు జీరో బిల్: ఎస్ఈ

లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 28: జిల్లాలో తెల్లరేషన్ కార్డు కలిగిన అర్హులైన వినియోగదారులకు మార్చి ఒకటో తేదీ నుంచి గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌కు జీరో బిల్ అందిస్తామని సూపరింటెండెంట్ ఇంజినీర్ రమేశ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంకా అర్హులుంటే స్థానిక ఎంపీడీవో, మున్సిపల్ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. విద్యుత్ కనెక్షన్ నంబర్, రేషన్‌కార్డు, ఆధార్‌కార్డులతో కూడిన దరఖాస్తును సిబ్బందికి అందజేయాలని సూచించారు.

షాదీముబారక్ చెక్కు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

మణుగూరుటౌన్, ఫిబ్రవరి 28: మండలంలోని అశోక్‌నగర్‌కు చెందిన ఎస్‌కే రేష్మాకు మంజూరైన షాదీముబారక్ చెక్కును ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు బుధవారం మణుగూరులోని తన క్యాంపు కార్యాలయంలో అందజేశారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
WANTED
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319443-All
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

పలువురు సీఐల బదిలీ

కొత్తగూడెం క్రైం, ఫిబ్రవరి 28: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో నలుగురు ఇన్‌స్పెక్టర్లకు స్థానచలనం కల్పిస్తూ తెలంగాణ మల్టీజోన్–1 ఐజీ ఏవీ రంగనాథ్ ఉత్తర్వులు జారీ చేశారు. కొత్తగూడెం త్రీటౌన్ ఇన్‌స్పెక్టర్ ఒడ్డేపల్లి మురళిని ఖమ్మం సీఎస్‌బీ–1 ఇన్‌స్పెక్టర్‌గా బదిలీ చేస్తూ ఆయన స్థానంలో ఏడూళ్ల బయ్యారం సీఐ కే.శివప్రసాద్‌ను నియమించారు. చుంచుపల్లి సీఐ ఏ.పెద్దన్నకుమార్‌ను భద్రాచలం సీఐగా, భద్రాచలం సీఐ రాయల వెంకటేశ్వర్లుని చుంచుపల్లి సీఐగా నియమించారు. అశ్వారావుపేట సీఐ కరుణాకర్‌ను ఏడూళ్ల బయ్యారం సీఐగా, ఆయన స్థానంలో ఖమ్మం సీఎస్‌బీ–1 ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్న కే.జితేందర్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

జిల్లాలో పకడ్బందీగా ఇంటర్ పరీక్షలు

నిమిషం నిబంధనతో గంట ముందుగానే చేరుకున్న విద్యార్థులు

చండ్రుగొండ: బోర్డులో హాల్‌టికెట్ నంబర్లు చూసుకుంటున్న విద్యార్థినులు

మణుగూరు టౌన్/ అశ్వారావుపేట/ టేకులపల్లి/ అశ్వాపురం/ చండ్రుగొండ/ సారపాక/ ఇల్లెందు/ పినపాక, ఫిబ్రవరి 28: జిల్లాలో బుధవారం ప్రారంభమైన ఇంటర్ పరీక్షలను అధికారులు పకడ్బందీగా నిర్వహించారు. ఆయా కేంద్రాలను ఉన్నతాధికారులు పరిశీలించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. అక్కడక్కడా సిబ్బంది పలు సూచనలు చేశారు. కాగా, నిమిషం నిబంధన ఉండడంతో చాలామంది విద్యార్థులు సుమారు గంట ముందునే పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. కొన్ని కొన్ని చోట్ల మాత్రం పలువురు విద్యార్థులు ఆలస్యంగా రావడంతో అక్కడి సిబ్బంది వారిని పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించలేదు. దీంతో వారంతా నిరాశతో వెనుదిరిగారు. మరికొంతమంది గైర్హాజరయ్యారు.

పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటుచేయాలి

ఇంటర్ ఎగ్జామ్ సెంటర్ల పరిశీలనలో ఎస్పీ రోహిత్‌రాజు

పరీక్ష కేంద్రంలో అధికారులకు సూచనలు చేస్తున్న ఎస్పీ రోహిత్‌రాజు

కొత్తగూడెం క్రైం, ఫిబ్రవరి 28: ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాల వద్ద అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పటిష్ట భద్రతా చర్యలు చేపట్టినట్లు ఎస్పీ రోహిత్‌రాజు తెలిపారు. ఇంటర్ వార్షిక పరీక్షలు బుధవారం ప్రారంభమైన నేపథ్యంలో కొత్తగూడెంలోని ఆయా కేంద్రాలను ఆయన సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. రామవరం ఎస్ఆర్ జూనియర్ కళాశాలలో అధికారులతో మాట్లాడారు. 144 సెక్షన్ అమలులో ఉన్నందున ఆయా పరిసర ప్రాంతాల్లో జనం గుమికూడకుండా చూడాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరినీ పూర్తిగా తనిఖీ చేసిన తర్వాతే పరీక్ష కేంద్రంలోకి అనుమతించాలని సిబ్బందికి సూచించారు.

కానిస్టేబుల్‌ను సన్మానించిన ఎస్పీ

మేడారం జాతరలో గుండెపోటుకు గురైన వ్యక్తి ప్రాణాలను కాపాడిన కానిస్టేబుల్ నాగముత్యాన్ని ఎస్పీ రోహిత్‌రాజు బుధవారం తన కార్యాలయంలో సత్కరించారు.

కోర్టు డ్యూటీ అధికారులకు సన్మానం

మహిళ హత్య కేసులో ఇద్దరికి జీవిత ఖైదు పడేలా విధులు నిర్వహించిన న్యాయాధికారులు, కోర్టు డ్యూటీ అధికారులను ఎస్పీ రోహిత్‌రాజు తన కార్యాలయంలో సన్మానించారు. కేసు పురోగతిని తుది వరకూ సమీక్షించిన డీఎస్పీ రెహమాన్, చుంచుపల్లి ఎస్సై ప్రవీణ్‌లను అభినందించారు.

వివాహిత ఆత్మహత్యాయత్నం

జూలూరుపాడు, ఫిబ్రవరి 28: వివాహేతర సంబంధం నెపంతో మహిళను చితకబాదడంతో అవమానభారంతో ఆమె పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. దాడికి పాల్పడిన ముగ్గురు మహిళలపై పోలీసులు బుధవారం కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. మండలంలోని అనంతారం గ్రామానికి చెందిన ఓ వివాహిత ఇంటికి ఈ నెల 27న సుజాతతోపాటు ఆమె బంధువులు నిరోషా, సునీత వచ్చారు. తన భర్తతో వివాహేతర సంబంధం ఎందుకు పెట్టుకున్నావంటూ ఆమెపై దాడిచేసి గాయపరిచారు. దీంతో అవమానభారంతో ఆ వివాహిత బుధవారం మిర్చి తోట వద్దకు వెళ్లి పురుగుమందు తాగింది. అపస్మారకస్థితిలో పడి ఉన్న ఆమెను కుటుంబసభ్యులు గుర్తించారు. చికిత్స నిమిత్తం కొత్తగూడెం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి విషమంగా ఉంది. బాధితురాలి భర్త ఫిర్యాదు మేరకు ముగ్గురిపై కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై తిరుపతిరావు పేర్కొన్నారు.

పలువురిపై కేసు నమోదు

అశ్వారావుపేట, ఫిబ్రవరి 28: బాల్య వివాహం చేస్తున్న పలువురిపై బుధవారం పోలీసులు కేసు నమోదు చేశారు. గ్రామస్తుల కథనం ప్రకారం.. మండలంలోని ఓ గ్రామంలో బాలిక (16)కు బాల్య వివాహం చేస్తుండగా పక్కాగా సమాచారం మేరకు పోలీసులు వెళ్లి అడ్డుకున్నారు. సీడీపీవో రోజారాణి ఫిర్యాదుపై బాలిక తల్లిదండ్రులు, వరుడు, అతడి తల్లిదండ్రులపై చైల్డ్ మ్యారేజ్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు ఎస్సై శ్రీరాముల శ్రీను తెలిపారు.

వాహన తనిఖీలు

వాహనాలు తనిఖీ చేస్తున్న ఎంవీఐ

సారపాక, ఫిబ్రవరి 28: మండలంలోని మణుగూరు క్రాస్ రోడ్‌లో భద్రాచలం ఎంవీఐ కిషన్ బుధవారం వాహన తనిఖీలు చేపట్టారు. సరైన పత్రాలు లేని వాహనాలను గుర్తించి జరిమానాలు విధించారు. వాహనదారులు వాహనానికి సంబంధించిన పత్రాలు కలిగి ఉండాలని, నిబంధనలను పాటించి వాహనాలు నడపాలని సూచించారు.

బోరు, మోటర్ వితరణ

దమ్మపేట, ఫిబ్రవరి 28: సొసైటీ మాజీ అధ్యక్షుడు రావు జోగేశ్వరరావు బోరు, మోటర్‌ను వితరణ చేశారు. మండలంలోని వడ్లగూడెంలో తాగునీటి సమస్యను గ్రామస్తులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన జోగేశ్వరరావు.. రూ.1.5 లక్షల సొంత ఖర్చులతో బోరు, మోటర్‌ను ఏర్పాటు చేసి బుధవారం ప్రారంభించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో తాగునీటి తిప్పలు

కిందకు వంగి పైపులో నీళ్లు తాగుతున్న విద్యార్థిని

అశ్వాపురం, ఫిబ్రవరి 28: మండలవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో తాగునీటి ఎద్దడి నెలకొన్నది. బుధవారం పలు పాఠశాలల్లో పనిచేయని చేతిపంపులు దర్శనమిచ్చాయి. పాములపల్లి బట్టీలగుంపు సమీపంలోని రాంనగర్ యూపీఎస్ పాఠశాల వద్ద చేతిపంపు పనిచేయకపోవడంతో మధ్యాహ్న భోజన అనంతరం తాగునీటి కోసం విద్యార్థులు తిప్పలు పడుతూ.. మిషన్ భగీరథ పైపు ద్వారా కొద్దిగా వస్తున్న నీటితో దాహం తీర్చుకుంటున్న దృశ్యాలు 'నమస్తే తెలంగాణ'కు చిక్కాయి. దీంతో ఇక్కడ తాగునీటి ఎద్దడికి ఇది తార్కాణంగా నిలిచింది.

'బొగ్గు ఉత్పత్తిలో వార్షిక లక్ష్యాన్ని అధిగమించాలి'

క్యాంటీన్‌లో కార్మికులతో మాట్లాడుతున్న సింగరేణి డైరెక్టర్

టేకులపల్లి, ఫిబ్రవరి 28: బొగ్గు ఉత్పత్తి, రవాణా ప్రక్రియలో ముందస్తు జాగ్రత్తలతో వార్షిక లక్ష్యాన్ని అధిగమించాలని సింగరేణి డైరెక్టర్ (ప్రాజెక్ట్ ప్లానింగ్) జి.వెంకటేశ్వరరెడ్డి అధికారులకు సూచించారు. కోయగూడెం ఉపరితల గనిలో బుధవారం పర్యటించిన ఆయన అక్కడి పనులను పరిశీలించారు. రోజువారీ ఉత్పత్తి, రవాణా, ఓబీ బ్లాస్టింగ్, లోడింగ్ వివరాల గురించి ఏరియా జీఎం జాన్ ఆనంద్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమష్టి కృషితో లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. అనంతరం ఎల్ఎస్ఎన్ క్యాంపు క్యాంటీన్‌ను తనిఖీ చేశారు. పీవో ప్రహ్లాద్, మేనేజర్ సౌరబ్ సుమన్, సర్వే అధికారి నాగేశ్వరరావు, అంజిరెడ్డి పాల్గొన్నారు.

బాధితుడికి నష్టపరిహారం చెల్లించాలి

వినియోగదారుల ఫోరం కోర్టు ఆదేశం

పాల్వంచ, ఫిబ్రవరి 28: పాల్వంచ ఒడ్డుగూడేనికి చెందిన సూర్యదేవర శివప్రసాద్.. పరుపును కొనుగోలు చేయగా అది ఆరునెలలకే పాడైపోయింది. దీంతో బాధితుడు వినియోగదారుల ఫోరం కోర్టును ఆశ్రయించాడు. దీంతో బాధితుడికి నష్టపరిహారం చెల్లించాలని సదరు కంపెనీకి ఫోరం ఆదేశాలు జారీ చేసింది. వివరాల్లోకెళ్తే.. శివప్రసాద్ ఆరు నెలల క్రితం పాల్వంచ పట్టణంలోని రవి ఎలక్ట్రానిక్స్ షాపులో కర్లాన్ కంపెనీకి చెందిన పరుపు కొనుగోలు చేశాడు. కొన్న ఆరునెలలకే పూర్తిగా పాడుకావడంతో కంపెనీపై వినియోగదారుల ఫోరంలో ఫిర్యాదు చేశాడు. అతడి అర్జీని స్వీకరించిన ఫోరం.. పూర్వాపరాలు పరిశీలించి బుధవారం తీర్పు చెప్పింది. 45 రోజుల్లోగా బాధితుడికి నష్టపరిహారంగా రూ.10 వేలను, కోర్టు ఖర్చుల కింద మరో రూ.5 వేలను చెల్లించాలని కర్లాన్ ఎంటర్‌ప్రైజెస్ బెంగుళూరు కంపెనీని, హైదరాబాద్‌కు చెందిన డిస్ట్రిబ్యూటర్‌ను, స్థానిక దుకాణదారుడిని ఆదేశించింది.

'మేడారం' ఆదాయం రూ.1.46 కోట్లు: డీఎం

డీఎం వెంకటేశ్వరరావు

కొత్తగూడెం అర్బన్, ఫిబ్రవరి 28: మేడారం సమ్మక్క– సారలమ్మ జాతరకు భక్తులను చేరవేయడంలో ఆర్టీసీ విజయవంతమైందని కొత్తగూడెం ఆర్టీసీ డీఎం బాణాల వెంకటేశ్వరరావు తెలిపారు. కొత్తగూడెంలోని తన కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొత్తగూడెం బస్ డిపో ఆధ్వర్యంలో 117 బస్సులను జాతర కోసం ప్రత్యేకంగా నడిపినట్లు తెలిపారు. ఈ నెల 18 నుంచి 25 వరకు ప్రత్యేక బస్సులను ఆపరేట్ చేయగా మొత్తం రూ.1.46 కోట్ల ఆదాయం వచ్చిందని పేర్కొన్నారు. మొత్తం 117 బస్సుల ద్వారా 683 ట్రిప్పుల్లో 83,747 మంది భక్తులను మేడారం జాతరకు చేరవేశామని వివరించారు.

'విద్యార్థినుల అభ్యున్నతే రోటరీ లక్ష్యం'

కార్యక్రమంలో మాట్లాడుతున్న బూసిరెడ్డి శంకర్‌రెడ్డి

బూర్గంపహాడ్, ఫిబ్రవరి 28: వెల్జాన్ ప్రాజెక్టు పేరుతో రోటరీక్లబ్ ఆఫ్ హైదరాబాద్ నార్త్ సహకారంతో రూరల్ తెలంగాణ వ్యాప్తంగా 1000 మంది విద్యార్థినులకు 1000 సైకిళ్లు ఉచితంగా అందజేస్తున్నామని రాష్ట్ర రోటరీ ఇంటర్నేషనల్ జిల్లా గవర్నర్ బూసిరెడ్డి శంకర్‌రెడ్డి అన్నారు. అందులో భాగంగా మండలంలోని నాగినేనిప్రోలు రెడ్డిపాలెం ఉన్నత పాఠశాలలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 8వ తరగతి చదువుతున్న ఆరుగురు విద్యార్థినులకు ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేసి మాట్లాడారు.

కోర్టును సందర్శించిన జిల్లా అదనపు జడ్జి

మణుగూరు టౌన్, ఫిబ్రవరి 28: మణుగూరు జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ కోర్టును జిల్లా అడిషనల్ జడ్జి శ్యామ్‌శ్రీ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా కోర్టు ప్రాంగణంలో మొక్క నాటి సిబ్బందితో మాట్లాడారు. మణుగూరు సీఐ సతీశ్‌కుమార్.. జడ్జీ శ్యామ్‌శ్రీకి పుష్పగుచ్ఛం అందజేశారు.

కోర్టు ప్రాంగణంలో మొక్క నాటుతున్న జిల్లా అడిషనల్ జడ్జి శ్యామ్‌శ్రీ

పేకాటరాయుళ్ల అరెస్ట్

పర్ణశాల, ఫిబ్రవరి 28: మండలంలోని చిన్నబండ్రేవు గ్రామ శివారులో మంగళవారం రాత్రి పేకాట ఆడుతున్న నలుగురు జూదరులను పోలీసులు అరెస్ట్ చేశారు. మరికొందరు పరారయ్యారు. పేక ముక్కలు, రూ.32,030 నగదు, మూడు బైక్‌లను స్వాధీనపర్చుకున్నారు. కేసు నమోదు చేశారు.

అశ్వారావుపేటలో ఏడుగురు..

అశ్వారావుపేట, ఫిబ్రవరి 28: మండలంలోని రామన్నగూడెం శివారులో బుధవారం కొందరు పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందుకున్న ఎస్సై శ్రీరాముల శ్రీను.. తన సిబ్బందితో వెళ్లి దాడి చేశారు. ఏడుగురు పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు. రూ.18,400 నగదు, 11 బైకులు, 3 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. జూదరులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు.

పోస్టల్ పథకాలు ప్రతిఇంటికీ చేరాలి: ఐపీవో

పినపాక, ఫిబ్రవరి 28: పోస్టల్ శాఖ అందిస్తున్న వివిధ రకాల పథకాలు ప్రతి ఇంటికీ చేరాలని ఐపీవో సుచందర్ ఉద్యోగులకు తెలిపారు. మండలంలోని సీతారాంపురంలో మణుగూరు సబ్ డివిజన్ పోస్టల్ ఉద్యోగులతో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

విద్యార్థుల దాహం తీర్చేందుకే ఆర్వో ప్లాంట్

సారపాక, ఫిబ్రవరి 28: విద్యార్థుల దాహం తీర్చేందుకు సారపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐటీసీ రోటరీక్లబ్ ఆఫ్ ఇన్‌భద్ర ఆధ్వర్యంలో క్షేలం సంస్థ, హబెర్ కెమికల్ సంస్థ సహకారంతో ఆర్వోప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. దీనిని ఐటీసీ యూనిట్ హెడ్ ప్రణవ్ బుధవారం ప్రారంభించారు.

'విద్యార్థులు పౌష్టికాహారాన్ని తీసుకోవాలి'

ఇల్లెందు రూరల్, ఫిబ్రవరి 28: విద్యార్థులు పోషకాలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని ఇల్లెందు ఏరియా సింగరేణి సేవా సమితి అధ్యక్షురాలు నిమ్మి ఆనంద్ సూచించారు. స్థానిక జేకే కాలనీలోని సింగరేణి ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో బుధవారం జరిగిన వార్షిక క్యాలెండర్ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు.

'ఐదేళ్ల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలి'

ఇల్లెందు రూరల్, ఫిబ్రవరి 28: ఐదేళ్లలోపు పిల్లలందరికీ తల్లిదండ్రులు విధిగా పోలియో చుక్కలు వేయించాలని ఎంపీడీవో ధన్‌సింగ్ సూచించారు. పల్స్ పోలియో కార్యక్రమంపై స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

'విద్యాలయాలే ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు'

ఇల్లెందు రూరల్, ఫిబ్రవరి 28: విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు విద్యాలయాలే పునాదులని ఎంఈవో పిల్లి శ్రీనివాస్‌రావు అన్నారు. మండలంలోని చల్లసముద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం జరిగిన వార్షికోత్సవంలో ఆయన మాట్లాడారు.

దివ్యాంగులకు వీల్‌చైర్ల పంపిణీ

మణుగూరుటౌన్, ఫిబ్రవరి 28: డిస్ట్రిక్ట్ ఎన్నారై ఫౌండేషన్ ఆర్థిక సాయంతో పట్టణలలోని సాయిబాబా ఆలయ ప్రాంగణంలో పలువురు దివ్యాంగులకు ఫౌండేషన్ కోఆర్డినేటర్ బయ్యన బాబూరావు బుధవారం వీల్‌చైర్‌లను పంపిణీ చేశారు. ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

మేరలను బీసీ ఏలో చేర్చాలని వినతి

దమ్మపేట, ఫిబ్రవరి 28: దర్జీలుగా వృత్తి చేస్తూ జీవనం సాగిస్తున్న మేరలను బీసీ డీ నుంచి బీసీ ఏలోకి మార్చాలని పలువురు టైలర్లు ఎమ్మెల్యే జారే ఆదినారాయణను కోరారు. దమ్మపేటలో బుధవారం జరిగిన టైలర్స్ డేలో పాల్గొన్న ఆయనకు సంఘం నాయకులు పలు సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు.

గ్రంథాలయ